**International Journal of Academic Research**
P-ISSN: 2348-7666: Impact Factor: 6.023
Homepage: https://www.ijar.org.in/
Volume-12, Issue-2, April-June-2025
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

**Research Article**

# త్రిపురనేని రామస్వామి చౌదరి హేతువాద దృక్పథం

**దేవరపల్లి రామయ్య**

ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం మన్యం జిల్లా

**వ్యాస సంగ్రహం:**

జ్ఞాన సముపార్జనకు హేతువు, ప్రధాన సాధనం, గీటురాయి హేతువాదం. ఈ హేతువాదంలో మత సంబంధమైన ప్రకృతికి అతీతమైనవిగా భావింపబడే వాటిని గురించి చర్చించి, అవి ప్రాకృతికమైనవేనని నిరూపించడం జరుగుతుంది. చౌదరిగారి మొదటి రచనలైన 'శంభుక వధ', శూత పురాణాల్లో వేద ప్రామాణ్యం అంగీకరించే భావాలు కనపడినప్పటికీ తరవాత రచనలైన ఖూనీ, భగవద్గీతలలో ఆయనలో హేతువాదం సంపూర్ణ రూపంలో ప్రకటితమైంది. త్రిపురనేని రామస్వామి చౌదరిగారి రచనల్లో ముఖ్యంగా ` సూత పురాణం, భగవద్గీత, గీతాలు, శతకాలు ` కుప్పుస్వామి శతకం, ధూర్తమానవా శతకం, వివాహవిధి అనేవి రాసారు. అపకం, మాలదాసరి, నరకం, గోపాల రాయ శతకం, పల్నాటి పౌరుషం, రాణా ప్రతాప్ మొదలగునవి అముద్రితాలుగా మిగిలిపోయాయి. ఆంధ్రసాహిత్యంలో ఈయన రాసిన 'సూతపురాణం' ప్రచురణతోనే హేతువాద సాహిత్య యుగం ప్రారంభమైందని చెప్పవచ్చు. "మానవుడు జన్మత: హేతువాది. ప్రతిదాని హేతువును గురించి ప్రశ్నించి సమాధానం తెలుసుకోవడం ద్వారానే, మానవుడు అభివృద్ధిని సాధించగులుగుతున్నాడు. కల్లబొల్లి కాల్పనిక సాహిత్యం ఈ హేతువనే దీపకళికను మసిబారేటట్లు చేసింది. త్రిపురనేని రామస్వామి చౌదరిగారి రచనల వలన మానవునిలోని ఆ దీపకళికను ఆవరించిన మసిని, నుసిని తొలగించివేశాయి. ఆ హేతువాద జ్యోతిని దేదీప్యమానం చేశాయి. ఆ కారణం చేతనే ఆయన ఈ నాటికీ ప్రజల నాలుకలయందు జీవించి ఉన్నారు. అందుకే తెలుగు సాహిత్యంలో త్రిపురనేని రామస్వామి చౌదరి గారిని హేతువాద ప్రారంభ రచయితగా సమకాలీన సమాజం గుర్తించింది. అలాంటి రామస్వామి చౌదరి గారి హేతువాద దృక్పథాన్ని తెలియజెప్పేదే ఈ పరిశోధన వ్యాసం.

**కీలకపదాలు:**

హేతువాదం, జ్ఞాన సముపార్జన,దీపకళిక, సూతపురాణం, కాల్పనిక సాహిత్యం, వైదిక ధర్మం, వర్ణవ్యవస్థ, ఋషులు, మొదలైనవి.

**కవి పరిచయం:**

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు 1887 సం॥ జనవరి 15వ తేదీన త్రిపురనేని బలమయ్యగారు, శ్రీమతి రామమాంబ గారికి పంచమ సంతానంగా జన్మించారు. సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం, ఆంగ్ల విద్యావిధానాల ప్రభావంచే ప్రభావితమైన ఆంధ్రదేశం ఆ తదుపరి ఎన్నో ఉద్యమాలకు కొలువైంది. సామినేని ముద్దు నరసింహనాయుడు,

కందుకూరి, గురజాడ అప్పారావు గార్లు నిర్మించిన హేతువాద పునాదులపై అందమైన భవంతిని నిర్మించినవారు కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి. అలాగే తాపీ ధర్మారావు, గుఱ్ఱం జాషువా, నార్ల వేంకటేశ్వర రావు, ఆరుద్ర, యలమంచిలి వెంకట సుబ్బయ్య మొదలైనవారు. వీరందరిలో శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారిని తెలుగు సాహిత్యంలో హేతువాదానికి మూల పురుషుడిగా పేర్కొంటారు. నూతన సమాజాన్ని నిర్మించుకోవాలంటే ముందుగా భావదాస్యం పోగొట్టి నూతన తాత్వికతను రూపొందించుకోవాలనే విశ్వాసంతో హేతువాత ప్రచార్థామే ఆయన సాహిత్యాన్ని సృష్టించారు. ప్రజలలో భావ విప్లవం రావాలంటే ముందుగా వారిలో పేరుకుపోయిన మూఢ విశ్వాసాలు పోవాలని ప్రజలలో మౌఢ్యాన్ని పెంచుతున్న మతాన్ని ప్రచారం చేసే పురాణాలను, కృత్రిమ అసమానతలు సృష్టించిన స్మృతులను హేతువాత దృక్పథంతో విమర్శించారు. ఈయన సాహిత్యమంతా ఇదే దృక్పథంతో సాగింది.

**హేదువాదం- నిర్వచనం:**

ఐరోపాలో 15,16 వ శతాబ్దంలో పునర్వికాసోద్యమం ప్రపంచం మొత్తం శాస్త్ర సాంకేతికతకు దారి తీసింది. ఇది మానవుల జీవితాల్ని విశేషంగా ప్రభావితం చేసింది. ఈ కాలంలోనే ఆధునిక హేతువాద భావన వెలుగులోకి వచ్చింది. అనేకులు హేతువాదాన్ని అనేక రకాలుగా నిర్వచించడం జరిగింది. వీటిలో కొన్ని నిర్వచనాలు పరిశీలిద్దాము. బ్రౌణ్యము ఇంగ్లీష్,తెలుగు నిఘంటువు కింది నిర్వచనాన్ని ఇవ్వడం జరిగింది. 'రీజన్' అనే పదానికి "వివేకము, కారణము, హేతువు"అనే అర్థాన్ని ఇచ్చింది. మానవవిజ్ఞాసర్వస్వము (ఎనసైక్లోపీడియా ఆఫ్ రిలిజియన్ అండ్ ఎథిక్స్) "మేధస్సులో ఉద్వేగ ప్రధానమైన దాన్ని కాకుండా వివేచనా ప్రధానమైన భాగాన్ని మత్రమే హేతువుగా చెప్పడం జరిగింది.

"మతాలకుఅద్భుతజ్ఞానంప్రమాణం, సంప్రదాయం, సహజాతం, అతీంద్రియజ్ఞానం ద్వారా కాక, హేతువు ద్వారా సాక్ష్యాధారాలను విశ్లేషించి,పరీక్షించడం ద్వారా మాత్రమే పరిష్కరించబడాలనే సూత్రమే హేతువాదం". ఎంతమంది ఎన్ని నిర్వచనాలు ఇచ్చినప్పటికీ, హేతువాదానికి స్పష్టమైన నిర్వచనాన్ని ఇచ్చినవారు ఎవరంటే చెప్పడం కష్టమే. కానీ ఉన్నంతలో స్పష్టంగా, సమగ్రంగా? నిర్వచించినవారు బ్రిటిష్ రేషనలిస్ట్ ప్రెస్ అసోషియేషన్ వారు. వారి నిర్వచనం "హేతువు అనేది ఎల్లప్పుడూ, భౌతికంగా లేని అభౌతిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వదు. అనుభవం ద్వారా పొందిన వాస్తవిక జ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తుంది. తద్వారా నీతి శాస్త్రాన్ని నిర్మించుకుంటుంది".ఈ నిర్వచనాన్ని అన్ని హేతువాద, లౌకికవాద, నాస్తికవాద సంఘాలన్నీ ఆమోదించాయి. ఆనాడు అనేక మూఢ నమ్మకాల మీద పోరాడే అద్భుతమైన సాధనంగా హేతువాదాన్ని అవగాహన చేసుకోవచ్చు.

**త్రిపురనేని హేతువాద దృక్పథం:**

రామస్వామి గారి రచనల్లో ఆయా సందర్భాలను బట్టి కొన్ని లక్షణాలు వ్యక్తంగాను, మరికొన్ని లక్షణాలు అవ్యక్తంగాను కనబడతాయి. 'హేతువాదం' అనేది ఆత్మగాను, సామాజిక, చారిత్రక, ఆదర్శ, మానసిక దృక్పథాలు మూలస్తంభాలుగాను గమనించాలి. ముఖ్యంగా సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలు` వర్ణవ్యవస్థ నిరసన, బ్రాహ్మణ ఆధిపత్య నిరసన, వైదిక యజ్ఞయాగాదులు పట్ల నిరసన, మాఢాచారాల పట్ల నిరసన, కర్మ, పునర్జన్మ సిద్ధాంతాల పట్ల నిరసన, విగ్రహారాధనను నిరసించడం అనే అంశాలపై ఈయన సాహిత్యంలో చర్చించడం జరిగింది.

**వర్ణవ్యవస్థను నిరసించడం:**

సంస్కృతంలో వర్ణము అనగా రంగు అని అర్థం. అంతేకాని కులం అని అర్థం కాదు. ఋగ్వేదకాలంలో చేసిన శ్రమ విభజన క్రమంగా బలపడి ఋగ్వేదానంతర కాలం నాటికి కుల విభజనగా రూపాంతరం చెందింది. సమకాలీన ఇండో ` యఠరోపియన్ జాతులతో, ప్రాచీన ఇరాక్‌లోని నాలుగు రకాలైన తరగతులుగా విభాగించుకోవడం జరిగింది. బహుశా ఆర్యులు వీరిని అనుసరించి ఉంటారు. అయితే సిద్ధాంత పరంగా ఆర్యులందరూ ఈ చాతుర్వర్ణ విభాగంలో భాగస్తులే కాని పిల్లలు, ఋషులు, వితంతువులను మాత్రం ఈ విభాగం నుండి మినహాయించారు. అయితే ఈ వర్ణ విభాగం మన దేశంలో కొత్త పుంతలు తొక్కింది. భారతదేశంపైకి ఉత్తరం వైపునుండి దండెత్తి వచ్చిన ఆర్యులు నాడు స్థానికంగా ఉన్న ప్రజలతో యుద్ధం చేసి వారిని పరాజితుల జేసి, వారికి సంఘులో అథమ స్థానాన్ని కల్పించిరి.కాల క్రమేణా వారి జీవనాన్ని క్రమబద్ధం చేసుకోవడానికి వారిలో వారు వర్ణ భాగాన్ని సృష్టించుకొన్నారు. ఈ వర్ణ విభాగం యొక్క ప్రస్తావన ఋగ్వేదంలో స్పష్టంగా ఉంది. పురుషసూక్తంలోని భాగమందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అను నాలుగు రకాలుగా విభజించడం జరిగింది. కాలక్రమేణా ఈ వర్ణవిభాగం బలపడి ఒక వర్ణంలోనికి మరో వర్ణం చొరబడే అవకాశం లేకపోయింది.

రుగ్వేదంలోని వర్ణవిభాగం దక్షిణ భారతదేశంలోకి చాలా నెమ్మదిగా ప్రవేశించింది. ప్రాచీన తమిళ సాహిత్యంలో జాతిపరమైన విభేదాలు కొద్దిపాటి హెచ్చుతగ్గులతో కూడి ఉన్నాయి తప్ప వర్ణ విభాగమనేది లేదు. క్రమంగా ఈ వర్ణ వ్యవస్థ దక్షిణ భారతంలో ప్రవేశించి బలపడి ఉత్తర భారతదేశంలో నెలకొన్న వర్ణవ్యవస్థ కన్నా విస్తృతమైపోయింది.

ఈ వర్ణవ్యవస్థను హేతుబద్ధంగా విమర్శిస్తూ త్రిపురనేని రామస్వామి చౌదరిగారు తమ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. రామస్వామి గారి దృష్టిలో వర్ణవ్యవస్థ అనేది ప్రారంభంలో లేదు. దీనిని ప్రస్తుతిస్తూ `

“తొలు దొలుత భూత సృష్టిని సలుప వేళ
గులములుంగాని, యెచ్చులొచ్చులును గాని
నేను గల్పింపగా లేదు నేడు చూడు
తారతమ్యమే విధముగా దారుకొనెను”(బ్రహ్మ భగవద్గీత)

అని తమ భగవద్గీత యందు పలనాటి బ్రహ్మనాయుడి నోట భూమిపై సృష్టి జరిగే నాటికి కులముగానీ, వాటియందు హెచ్చుతగ్గులుగాని లేవని, నేడు చూస్తే ఈ తారతమ్యాలు మిక్కిలిగా ఉన్నాయని రచయిత ఈ పద్యంలోని వివరణ.

**బ్రాహ్మణ ఆధిపత్యంపై నిరసన:**

ఆధునిక సాహిత్యంలో బ్రాహ్మణులను తీవ్రంగా నిరసించిన కవి త్రిపురనేని రామస్వామి చౌదరిగారు. తమ సాహిత్యమంతటా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని నిరసించారు. భారతీయ సమాజంలో వర్ణపరమైన విభేదాలు కలుగజేసింది బ్రాహ్మణులే అని ఈయన అభిప్రాయం. వైదిక ధర్మం పేరిట బ్రాహ్మణులు చేసిన పున: సృష్టివల్లనే సమాజం నేడు ఈ రీతిగా ఉందని వారి అభిప్రాయం. అయితే ఈ బ్రాహ్మణ సృష్టికి ఏ విధమైన హేతబద్ధతా లేదని చెబుతూ భగవద్గీత యందు పలనాటి బ్రహ్మనాయుడు ఇలా ప్రస్తుతించాడు.....

“వైదిక ధర్మముంజెఱుప స్వార్థపరాయణ చిత్తులైత్రsTÖ
వేతుల మంచు గొందఱు వివేకము వీడి స్మృతుల్ రచించిత
ద్వైదిక ధర్మసారమని వాకొనినారు కుమార! యిట్టి దు
ర్వాదము మాపకున్న యెడ వర్ధిలు దప్పక ధర్మ పాడలున”(బ్రహ్మ భగవద్గీత)

కొందరు వివేకమును విడిచిపెట్టి స్మృతులు రచించినారని అందు నిర్హేతుకమైన విషయాలను వల్లెవేసి నేటి ఈ అధర్మమునకు కారకులైనారని నిరూపించారు. అంతే కాకుండా...

“వేళాకోళము గందఱ
గోళమ్మును జేసి ద్విజుల గురించి మహా
భీలముగా వర్తించిరి
కాలము కర్మం బీకటయి కారింపగా”(బ్రహ్మ భగవద్గీత)

అంటూ ద్విజుల యొక్క దుష్క్రియలను విమర్శించారు. ఇంకా అవతారాలను సృష్టి చేయడంలోనూ, దురాచారాలను పాదు కొల్పడంలోనూ, సంప్రదాయం పేరిట తమకు అనుకూలమైన ఆచార వ్యవహారాలను ప్రజలయందు పాదుకొల్పడంలోనూ వారి యొక్క కృషి అవిరళఅనీయమైంది. అన్నింటిలోనూ బ్రాహ్మణులు పై చేయిగా ఉంటూ, అగ్రవర్ణాల వారిమని అంటూ కింద కులాలవారిని నీచంగా చూసేవారు అందుకు నిదర్శనంగా రచయిత ఆవేదనాత్మకంగా దీనిని రచించినట్లు కన్పిస్తుంది.

**వైదిక యజ్ఞయాగాదులు కర్మకాండల పట్ల నిరసన:**

త్రిపురనేని రామస్వామి చౌదరిగారు ఆంగ్ల విద్యా పారంగతులు కావడంతో పాటు ఇంగ్లాండ్ తదితర దేశాలు తిరిగి రావడంతో ఆయా దేశాలలో ఉన్న సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు అధ్యయనం చేశారు. అందువలనే పాశ్చాత్య దేశాలలో ఉన్న నలుపు, తెలుపు అన్న వర్ణ వివక్షతనూ, అదే రీతిగా ఆయా దేశాలలో సైతం సెంబర్ పదమూడు హోటల్ గదిలో ఎవ్వరూ దిగకపోవడం వంటి దురాచారాల పట్ల ఆయనకు విముఖత వుంది. సదరు ఆచార వ్యవహారాలకు ఏ విధమైన హేతువూ లేదని వారి అభిప్రాయం. అందుచేతనే వారు తమ సాహిత్యం ద్వారా ఆయా వ్యవహారాలలో ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించారు. వాటి మరిలాలను ఖండించారు. ‘భగవద్గీత’లోని కర్మయోగమందు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు బాలుడి నోట యజ్ఞ యాగాదుల యొక్క ఔచిత్యాన్ని హేతుబద్ధంగా ప్రశ్నించారు.

“యజ్ఞముల జేయనేల? యా యజ్ఞఫలము
పొంటె రాత్రిందివమ్ములు పొక్కి పొక్కి
దేవతల బట్టికొని యేల దేవురింప?
యజ్ఞముల మాన నష్టమేమైనా గలదె?”(బ్రహ్మ భగవద్గీత)

యజ్ఞాలు ఎందుకు చేయాలి? అవి చేయకపోతే కలిగే నష్టమేమిటి? ఈ యజ్ఞఫలం కోసం దేవతలు దేవురించడమెందుకు? అంటూ యజ్ఞాలు చేయడంలోగల హేతుబద్ధతను తేటతెల్లం చేశారు రచయిత.

యజ్ఞముల తోడ సృష్టించె నఖిల జనుల
దొల్లి భగవంతుడని చెప్పుదురు నిరంత
రంబు పండితమ్మన్యులు బ్రహ్మమేని!
వారి మాటలు విస్రంభపాత్రమౌనె?”(బ్రహ్మ భగవద్గీత)

అని యజ్ఞాలు చేయడం వల్లనే ఈ భూమిపై భగవంతుడు సృష్టిని చేశాడని పండితులు చెబుతారని వారి మాటలు నమ్మదగినవి కావని రచయిత పేర్కొన్నారు. యజ్ఞయాగాదుల వలన మనకు నష్టమేగానీ లాభం లేదని కవి భావన ఇందులో కనిపించింది.

**మూఢాచారాల పట్ల నిరసన:**

మఠఢాచారాల్లో ముందుగా త్రిపురనేని రామస్వామి చౌదరిగారిని బాధించినది జంతుబలులు. సూత పురాణంలో జంతుబలులు గూర్చి రాసారు. భగవంతుని పేరు చెప్పి జంతుబలులు చేయడం సమంజసం కాదని, విజ్ఞానం కల్గిన మానవులు చేయకూడని పని అని వక్కాణించారు. త్రిపురనేని గారు రచించిన 'కుప్పుస్వామి' శతకమందు ఈ జంతుబలులు గూర్చి ఇలా అన్నారు.

"మాంసం భుజింప నిచ్చించి మానవుండు
మ్రొక్కు మ్రొక్కంచు దేవుని ముందుబెట్టి
గొంతుకోసి యే మృగమునో కుడుచుచున్న
గోపపడకున్నే దేవుండు? కుప్పు స్వామి"

అని మాంసం తినాలనే కోరికతోనే మానవుడు దేవుని మ్రొక్కు పేరు చెప్పి జంతువులను బలిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఇది చూసిన దేవుడు తప్పక కోప్పడతాడని కూడా పలికారు. వీరు రాసిన సూతపురాణమందు జంతు బలుల విషయమై ద్వితీయాశ్వాసంలో ఇలా అన్నారు.

"వింటి కోపు మీద వీర రక్తము జల్లి
పలుక వాలునకును బలులు పెట్టి
మఠగ దేవరులకు మ్రొక్కుబడులు దీర్చి
పైనమైరి రిపుల బారి సమర" (సూత పురాణం)

అంటూ ఆర్యులతో పోరాడటానికి ద్రావిడ యోధులు సన్నద్ధులైనారని, అందుకు ప్రతిగా ఆర్యుల ప్రతిక్రియను సూత పురాణంలో రచించారు. నోరులేని మూగ జీవాలను మాట్లాడలేని దేవుని పేరు చెప్పి మానవులు చేసే ఈ అజ్ఞానాన్ని ఆయన ఖండించారు

**కర్మ - పునర్జన్మ సిద్ధాంతం:**

త్రిపురనేని రామస్వామి చౌదరిగారికి కర్మ సిద్ధాంతం పునర్జన్మ సిద్ధాంతాలపై ఏ విధమైన నమ్మకం లేదు. వారి దృష్టిలో కర్మ పునర్జన్మలకు ఎటువంటి హేతుబద్ధతా లేదు. అందుచేతనే వారి అభిప్రాయాలను నిష్కర్షగా తమ సాహిత్యమందు పొందుపరిచారు. 'ధూర్త మానవా' శతకమందు రామస్వామిగారు

"మరణపు శయ్యమీద నొక మారయినన్ నను దప్పకుండ సం
స్మరణము చేసినంతటనె స్వర్గము వచ్చునటందు, పేగతిన్
బొరయును? నిట్లె నీవెపుడు బొంకుచునుందువు దీనికైనినున్
గటికర గొంతు కోసెదను కానివి చెప్పకు ధూర్తమానవా!"(ధూర్త మానవా శతకం)

స్వర్గం అనేది ఉందని చెప్పడానికి ఏ విధమైన హేతువు లేదని, అట్లు ఉందని నిర్హేతుకమైన మాటలాడినచో గొంతు గరకర కోస్తానని హెచ్చరించారు. కర్మ, పునర్జన్మల సిద్ధాంతాలు తప్పు అని దుయ్యబట్టారు రచయిత.

"చచ్చిన పిదపన్ నరకమె
వచ్చునో స్వర్గంబొ యఠడిపడునో చెప్పన్

వచ్చునె యెవ్వనికనియు

నిచ్చకముల చెప్ప లాభమేమి మహాత్మా!"

అని అంటూ రామస్వామిగారు స్వర్గం, నరకం, ఆత్మ అను వస్తువులు ఉన్నవో లేవోనని, ఉన్నవని నమ్మటం తప్పని వాదించారు.

ఆత్మయును వస్తువున్నదో యసలు లేనె

లేదో నాకు నమ్మిక గ్లగలేదు గాన

మొయిలులో నీరు నమ్మియే మఠ్ఠుడైన

జెఱవు కట్టల దెగనొట్టి చెఱుపగలడె

అని రామస్వామిగారు ఆత్మ అనేది ఉందో లేదో ఎవరికీ తెలియదు అంటారు. అలాగే ఆత్మ ఉందనే భ్రమలోనే చాలామంది బ్రతుకుతారు. "మొయిలులో" లేని నీరు ఉందని భ్రమించడం తప్ప వేరొకటి కాదని, ఆ లేని నీరును ఉందని భ్రమించి చెరువు కట్టను తెగ్గొట్టం సమంజసం కాదని పలికారు.

**మరణం - పునర్జన్మ:**

మృతిని పొందిన మనుజులు ఏమౌతారనే చర్చ కూడా త్రిపురనేని రామస్వామి చౌదరిగారు చేశారు. పిండ ప్రదానాలు చేయటం తదితర ఆచారాలను సైతం హేతుబద్ధంగా విమర్శించారు. 'కుప్పుస్వామి' శతకమందు -

"చచ్చిపోయిన వెంటనే జన్మమెత్తు

జీవి కుడువ గర్మమటంబు జెప్పుచుండు

రట్టులైనచో బిత్రులోకమెట్టువచ్చు?

గుటిల జనసృష్టి గాదొక్కొ కుప్పుస్వామి"(కుప్పుస్వామి శతకం)

చనిపోయిన తర్వాత మనిషి మరలా జన్మిస్తాడని, చనిపోయిన వారికి పిండప్రదానం చేయడం ద్వారా వారి ఆత్మను తృప్తి పరచవచ్చని, తద్వారా వారికి సద్గతులు కలుగుతాయని చెప్పేమాటలు కుటిల బ్రాహ్మణులు కల్పించిన సృష్టియని త్రిపురనేని రామస్వామి చౌదరిగారి అభిప్రాయం. చనిపోయినవారు ఎక్కడికి వెళ్తారనేది ఎవరికీ తెలియదని, ఎక్కడ ఉంటారో తెలియని, జీవంలేని మనుషులకు పిండాలు, నివాపజలం పెట్టడం నిర్హేతుకమైనందని చెప్పారు రచయిత.

ఈ రీతిలో పునర్జన్మ అనునది కుటిల జనసృష్టి అని, పిండ ప్రదానాలు కేవలం ఆప్తులను, సదరు కర్మకాండను నిర్వహించి లాభపడు భోక్తలను, పురోహితులను తృప్తి పరచడానికి పెట్టుకున్నవి గాని వేరొక్కటి కావని అంతేకాక మరణం, పునర్జన్మ మానవునికి అతీతమైంది. మానవ ప్రమేయం లేదని రచయిత తెలియజేశారు

**విగ్రహారాధన పట్ల నిరసన:**

త్రిపురనేని రామస్వామి చౌదరిగారు విగ్రహారాధన, ప్రతిమల పెండ్లి చేయుట వంటి దురాచారాలను సైతం నిరసించారు. వీరి కుప్పుస్వామి శతకమందు

"ముక్కు మొగము జెక్కమఠల విరాట్టంచు

నొక్కరాయి దెచ్చి యుంచి గుడుల

గూడు గుడ్డలిచ్చి కొల్తురు ప్రజలెల్ల

గొంటె పగులు గావె కుప్పుస్వామి"(కుప్పుస్వామి శతకం)

అని విగ్రహారాధన గురించి నిరసన వ్యక్తంచేశారు రచయిత. రాళ్ళకి మొక్కడం సరైనది కాదని, ప్రతీ మనిషిలోనూ దైవం ఉంటుందని, దాన్ని వదలి గుడులు, గోపురాల వెంట పరుగులు పెట్టరాదని ఉద్బోధించారు. అయినా ప్రజలు మరఁర్ఖంగా ఆలోచిస్తూనే ఉన్నారని అంటారు.

ఈ టకటొంకు లేమిటికిని? నిల్లును వాకిలి గట్టిపెట్టి యే

టేటను బెండ్లి సేయుమని యే సెపుడైనను గోరియుంటినే

చీటికి మాటికిన్ బరుల జేటుల గొట్టుట ధర్మమార్గమే?

ఏటికి నీయబద్ధ మరలే! యిక సాగునే? ధూర్తమానవా!(ధూర్త మానవా శతకం)

అంటూ విగ్రహారాధనలో ఉన్న వాస్తవికతను ఒకపక్క విమర్శిస్తూ, మరొక చోట భగవంతుడే ధూర్తమానవునితో నాకు ఏడాదికోసారి వివాహం చేయమని నేను కోరలేదని పల్కడం త్రిపురనేని రామస్వామి చౌదరిగారి హేతుబద్ధతకు నిదర్శనం. ఆయనకు మఁఢ విశ్వాసాల పట్ల ఉన్న వ్యతిరేకతను హేతువాద ధోరణిలో ఇలా చెప్పారు.

"శాస్త్రముల సెల్ల జదవి విజ్ఞాన మెరిగి

సంశయింపక సర్వదా చర్చజేసి

నిజమెఱుంగవలయు నిది సేర్వకున్న

మఁఢ విశ్వాసమున జేటు మఁడుచుండు"(బ్రహ్మ భగవద్గీత)

చివరిగా తమ భగవద్గీత నందు ప్రజలకు హితబోధ చేయుచూ శాస్త్రములను చదివి విజ్ఞానం పొంది ఆ తదుపరి తమకు కలిగిన జ్ఞానాన్ని పదిమందితో చర్చ చేసి నిజం తెలుసుకోవాలని, అంతే తప్ప మఁఢ విశ్వాసాలను యథాతథంగా అవలంబించడం వల్ల చేటు కలుగుతుందని తన భగవద్గీత ద్వారా పరితులకు సత్యాన్ని ఉపదేశించారు. విగ్రహారాధనని తీవ్రంగా ఖండించారు రచయిత.

**ముగింపు:**

ఈవిధంగా త్రిపురనేని రామస్వామి చౌదరిగారు ప్రక్రియా పరంగానూ, వస్తు పరంగానూ ఆయన రచనల్లో వైవిధ్యం చూపించి హేతువాద ధోరణిని పేర్కొన్నారు. సామాజిక దృక్పథంలో భాగంగా వర్ణవ్యవస్థ, బ్రాహ్మణ ఆధిక్యత, దురాచారాలు, సనాతన ఆచార వ్యవహారాలు బ్రాహ్మణ కల్పితాలని ఈయన అభిప్రాయం. అట్లే చారిత్రాకాంశాలైన ఆర్యుల దురాక్రమణ, పురాణ పురుషుల యొక్క ఔన్నత్యం అనే అంశాలు గూర్చి విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. నిజానికి హేతువాదం ఒక వాదం కానీ, సిద్ధాంతం కానీ, తత్త్వం కానీ కాదు. నిత్యాభివృద్ధి చెందే విజ్ఞానాన్ని అన్వయం చేసుకొని, ఎప్పటికప్పుడు దానికి అనుగుణమైన ఆలోచనా విధానాన్ని అనుసరించేందుకు తోడ్పడేదే హేతువాదం. హేతువాదమనే పదం ఉచ్చరించకుండానే మన ప్రాచీన దార్శనికులు తమ దర్శనాల్లో కార్యకారణరూపంలో కొంత తర్కించారు. భారతీయ సాహిత్యంలో హేతువాత భావనలు ఉన్న తొలి గ్రంథాలు ఉపనిషత్తులు. ఇవి ఆనాటి సమాజంలో ఉన్న క్రతువులు, కర్మకాండలను నిరసిస్తూ చర్చారూపంలో వెలువడ్డ గ్రంథాలు. ఆ తదుపరి బౌద్ధంలోను, ప్రాచీనుల షడ్దర్శనాలలోని పైన సాంఖ్య వైశేషికాల్లోనూ ఇప్పటి హేతువాద ఛాయలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. ధర్మారావు, తాపీ - పెళ్ళి దాని పుట్ట పూర్వోత్తరాలు(మూ.ముద్రణ), విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.2002.

2. కవిరాజు సాహిత్యం -1. సూత పురాణం- విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2011

3. కవిరాజు సాహిత్యం - 2. భగవద్గీత - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2011

4.రామస్వామి చౌదరి, త్రిపురనేని -సూతపురాణం, శ్రీవేమన ఆంధ్ర భాషా నిలయం, హైదరాబాదు,1971

**Citation:** దేవరపల్లి రామయ్య2025. "త్రిపురనేని రామస్వామి చౌదరి హేతువాద దృక్పథం". International Journal of Academic Research, 12(2): 133-140.
**Copyright:** ©2025 దేవరపల్లి రామయ్య. This is an open-access article distributed under the terms of the Creative Commons Attribution License (https://creativecommons.org/licenses/by/4.0/), which permits unrestricted use, distribution, and reproduction in any medium, provided the original author and source are credited.